


# వలపుకి వయసేమిటి

— దివిలక్ష్మి రాజేశ్వరి
D/o నాగేశ్వరరావు, వలివేరు పోస్ట్, గుంటూరు జిల్లా

ఆశల పుష్పాలు పరిచిన అనుభూతుల పాన్పు కళ్ళ ముందు పలకరిస్తుంటే వెచ్చటి ఆవిరి ఆమె బుగ్గల మీంచి జారి పోయింది.

సముద్రాన్ని నీటి ముద్దులతో ముంచెత్తుతోంది సాయంత్రం. కుంకుమ వర్ణంలో మెరిసే మేఘాల మీద సంధ్యవెలుగు వింతగా ప్రతిఫలిస్తోంది.

ఆ అమ్మాయి సన్నగా, తెల్లగా, నాజూగ్గా వుంది. కోల ముఖం, ఆకర్షణీయమైన కళ్ళు. నవ్వి నవ్వడు చెకుముకిరాళ్ళు తాగిన వెలుగు!

ఆమెతో పాటు మారుతీకారు దిగిన అతడు భిన్నంగా వున్నాడు. మనిషి కాటుక నలుపు. కర్లింగ్ హెయిర్. సన్నగా రివటలా వున్నాడు. మేన్లీనెస్ కనిపిస్తోంది. కళ్ళలో అదోరకమైన ఆకర్షణ.

కొన్ని పదుల జతల కళ్ళు తమనే పరీక్షగా చూడటం గమనించి, "మాశావా— అందరూ మనల్నే గమనిస్తున్నారు" అని అతడు ఏదో చెప్పబోతుండగా, "పొరపాటు. వారంతా మనల్ని గమనించడం లేదు. నిన్నొక్కడినే చూస్తున్నారు;

చక్కటి హైట్, గుడ్ ఫిజిక్- టీజింగ్ లుక్స్- సెక్సీ స్మైల్" అంటూ సన్నితమైన తన చేతిని అతడి నడుము చుట్టూ వేసి "పాలల్లో నీళ్లు కలిపినా భరించగలను గాని నీ ప్రేమ పలచనయితే నేను భరించలేను శ్యామ్..." అంటూ అతడ్ని హత్తుకుపోయింది.

ఉలిక్కిపడ్డాడు శ్యామ్...

హృదయాంతరాలు కదిలిపోయినట్టు చూశాడు.

తెరలు తొలగించుకొని గుండె అరలను తెరిచినట్టు అంది.

"నీ ప్రేమ నిజమయితే... అందులో నిజాయితీ వుంటే నీకు నా సాన్నిహిత్యమే ఓ విశాల ప్రపంచం. నా కళ్ళలో ఈ ప్రపంచాన్ని చూస్తావు; నా గాఢ చుంబనంలో ఊపిరి పీల్చుకుంటావు! అంతేగాని మనసయినదాన్ని పక్కన పెట్టకుని దిక్కులుచూడవు. నీకేం తక్కువ... యు ఆర్ బ్లాక్! అయామ్ ప్యూర్ గోల్డ్! కృష్ణుడు నీలి వర్ణంలో వుంటాడట- అయినా పది వేల మంది గోపికలు వలచి వలపు పండించుకున్నారు. నీవు గిటార్ చేత బట్టుకుని మైకు ముందు నిలబడితే ఆడిటోరియమ్ కరతాళ ధ్వనులతో మారుమ్రోగుతుంది. నీవు మైకుచేత బట్టుకుని ఒక జెర్క్ ఇస్తే యువతరం ఉర్రూతలూగుతుంది. నీలో నేను చూస్తున్నది ఆ మెలొడీ వాయిస్ కాదు; సెక్సీ స్మైల్ కాదు; టీజింగ్ లుక్స్ అంతకన్నా కాదు... ఇటీజ్ సమ్‌థింగ్.... యు మే నేమ్ ఇట్ ఏజ్ 'లవ్'. ఐ లవ్ యు డియర్!" ఏదేదో మాట్లాడుతోందామె.

ఆమె- శిల్ప.

కళ్ళ ముందు సప్త వర్ణాల హరివిల్లు హఠాత్తుగా సాక్షాత్కరించినట్టు- వాయు వేగమేదో ఒంట్లోని నరనరాన్ని ఆక్రమించుకొన్నట్టు- కను రెప్పలోకి జర జరా పాకిన మైమరపు... సంవత్సరాల వియోగం తర్వాత తిరిగి కలుసుకొన్నప్పుడుకలిగే తన్మయత్వం...

అప్రయత్నంగా కళ్ళలో ఉబికిన నీళ్ళు చెంపల మీదుగా జారాయి.

ఆమె అతడి జుత్తు పట్టుకుని క్రిందకు వంచింది. ఆబగా ముఖమంతా ముద్దులతో నింపింది.

మెత్తగా నవ్వాడు...

మత్తుగా నవ్వేడు...

మండుతున్న గుండెల మీద పన్నీరు చిలకరించినంత హాయిగా నవ్వాడు.

మాటల్లో పడి చాలా దూరం నడచి వచ్చారు. బీచ్‌లో గుట్టలు గుట్టలుగా జనం. వారికి దూరంగా, కడలి తరంగాలకు దగ్గరగా!

అంతలో ఓ కుర్రాడు పరుగెత్తుకొచ్చాడు - టిన్డ్ కోక్స్‌తో!

శ్యామ్ ఒక టిన్ మాత్రమే తీసుకోవడం గమనించి "అదేమిటి నీవు కోక్ తీసుకోవా?" అనడిగింది.

"రెండు తీసుకుంటే చాలా థ్రిల్ మిస్సయిపోతాను" అన్నాడు.

"అంత థ్రిల్లయినది ఏమిటబ్బా" అనుకుంటూ టిన్డ్ కోక్ ఓపెన్ చేసి కొంచెం సిప్ చేసి అతనికి ఇచ్చింది.

"ఏముంది- నీ అధరాలున్నాయా, ఆ అధరాలపై సుధాధారలు వర్షిస్తున్నాయా... నీవు ఆ పెదవులతో ఈ టిన్ తాకినచోట నిన్ను ముట్టుకోకుండానే నా పెదవులతో ఆ మధురామృతాన్ని గ్రోలుతున్నానన్నమాట!"

అప్పటికే శిల్ప సిగ్గుల మొగ్గయింది. చెక్కిళ్ళు ఎర్రబడ్డాయి. పచ్చటి పసిమి శరీరం వణుకుతోంది- ఆత్రుతతోనో, ఆదుర్దాతోనో!

"ఏయ్, ఏమిటలా అయిపోయావ్-" ఆమె భుజాల చుట్టూ చేతులేసి గుండెలకు గట్టిగా హత్తుకుంటూ అన్నాడు.

ఆ రాపిడికి ఒరిపిడికి గుండెల్లో భగ్గుమన్న

> *A man is not poor if he does not have a penny, he is poor if he does not have a dream. So to live, we must have a dream.*

అగ్నిని సంయమనంతో ఆపుతున్నట్లుగా పెదాలను నొక్కి పట్టింది.

ఆమె భుజంపైన పడ్డ అతని చేతులు అలా పైకి జరిగి ఆమె మెడ నునుపుదనాన్ని పరీక్షించి,. చెవిని ఊగాడుతున్న లోలకుల్ని మీటి తల వెంట్రుకలలోకి చొచ్చుకుపోయి కురుల పట్టుదనాన్ని పరిశీలించి ముందుకు జరిగి చెవి తమ్మిని తాకి...మెత్తగానూ, మృదువుగానూ వున్న ఆమె బుగ్గలపైన ఆగాయి.

ఆమె పై పెదవి అతడి పెదవుల నడుమ నలిగి రక్తం చిమ్మటానికి సిద్ధంగా వుంది.

విద్యుద్ఘాతవు తాకిడిని నిలువరించలేని జీవి విద్యుత్తీగకు హత్తుకుపోయినట్టు-

సుడిగాలిలోనికి ఆకులు అలలు అలలుగా తిరిగి తిరిగి లీనమై పోయినట్టు- ఆమె అతన్ని చుట్టేసింది.

బలంగానూ- భరువుగానూ, మెత్తగానూ- మృదువుగానూ స్పర్శించిన ఆమె ఎద తాకిడికి-

అవి అందించిన స్పర్శానందానికి అతని గుండె ఛిద్రమైపోతున్న అనుభూతి మిగిలింది!

అతని పెదవులు "ముప్పై అయిదు డిగ్రీల కోణంలో వంపు తిరిగి నవ్వు వులుముకున్నాయి. చేతులు మాత్రం ఆమె నడుం చుట్టుకొలతలను, గట్టిదనాన్ని పరిశీలిస్తున్నాయి. రెండు చేతుల్లోకీ ఆమె తలను తీసుకొని కొద్దిగా వెనక్కి వంచి ఆమె పెదవుల మధువును గ్రోలాడు ఒక నిమిషం.

అలసి ఊపిరి పీల్చుకోవడానికి ఓ సెకను ఆమె పెదవుల్ని వదిలాడు.

మళ్ళీ ఆక్రమణ...

సముద్ర కెరటాలు కొద్దిపాటి విరామం ఇస్తూ మళ్ళీ మళ్ళీ తీరం మీద విరుచుకుపడ్డట్టు ఆమె పెదవుల్లోపల లోలోపల దాక్కొని వున్న మధువుల ఊటల్ని మొత్తంగా కాజేయాలన్నట్టు అతను ఆమె పెదాలను కాస్త గిచ్చాడు పెదాలతో గట్టిగా

నాలికతో నాలికపై రాసిన అక్షరాల లిపిని ఏ బ్రహ్మ తెనిగించగలడు?

ఆ శరీరాల రాపిడికి పుట్టిన ఉష్ణోగ్రతను ఏ థర్మామీటరు మెజర్ చేయగలదు?

అతని చేయి ఆమె బ్రా వెనుక కదుల్తోంది

ఆశల పుష్పాలు పరిచిన అనుభూతుల పాన్పు కళ్ళ ముందు పలకరిస్తుంటే వెచ్చటి ఆవిరి ఆమె బుగ్గల మీంచి జారిపోయింది.

చీకటి పడేవరకూ ఇసుక తెన్నెలపై గడిపి కార్లో బయల్దేరారు. సినిమా పాటలలో చక్కని సాహిత్యాన్ని వెదుక్కునేవారు యువచిత్రవారి పాటల ఆల్బమ్ చూడాలి. శిల్పకు 'త్రిశూలం', 'గోరింటాకు', 'సీతామాలక్ష్మి' చిత్రాలలోని పాటలంటే చాలా ఇష్టమని తెలిసిన శ్యామ్ ఆ పాటలను రికార్డింగ్ చేయించాడు.

"మన ప్రేమ కూడా ఈ పాటలంత మధురంగా సాగాలి శ్యామ్..." అతడి భుజం మీద వాలిపోతూ అన్నది.

అతడి కుడి చేయి స్టీరింగ్ మీద వుంది; ఎడమ చేయి పసిడి బంగారు పండ్లపైన తాపడం చేసిన ఎండు ద్రాక్షల్ని స్పృశిస్తోంది.

ఆ ఎ.సి. కారులో ఉష్ణోగ్రత క్రమక్రమంగా పెరగసాగింది.

మరో పావుగంటకి కారు ఫుడ్ పాయింట్ దగ్గర ఆగింది.

ఫుడ్ పాయింట్ దగ్గర అయిటమ్స్ బాగుంటాయని అందరికీ తెలుసు; కాకపోతే ఆలస్యం - కావలసినంత సేపు స్వీట్ నథింగ్స్ షేర్ చేసుకోవడానికి వీలుగా!

"నన్ను ఇంటి దగ్గర వదిలిపెడ్తావనుకుంటే ఇక్కడికి తీసుకొచ్చావేమిటి?"

"ఇక్కడ్నించి మీ ఇంటికి తీసికెళ్ళడం లేదు; మా ఇంటికి తీసికెళ్తున్నాను"

"మీ అపార్ట్‌మెంట్‌కా? ఎందుకు?"

"ఎందుకేమిటి తిన్నదంతా అరిగేదాకా శ్రమపడటానికి... అది చాలా మంచిది ఆరోగ్యానికి, ఆనందానికి"

అతని మాటలకు అర్థం స్ఫురించగానే సిగ్గు మొగ్గయింది; "సిల్లీ... ఈ తిండేం వద్దు, పద పోదాం–" అన్నది.

"ఇంతలోనే అంత అర్జంటా? అయితే పద... నా ఆలస్యం లేదు" అన్నాడు కొంటెగా.

ఆమె కళ్ళు ఎర్రగా చేసి చూసింది –

ఇక్కడ వీరిద్దరూ ఇలా మాట్లాడుకుంటున్న సమయంలో, అక్కడే – మూడో టేబుల్ దగ్గర కూర్చుని వున్న ఓ నలభై ఏళ్ళ వయసువాడు కుతకుతలాడిపోతున్నాడు.

అతడు అంకుల్ యాదవ్!

శిల్ప ఇంటి పక్క ఇల్లే – పోలియో ఎఫెక్టెడ్... చిన్నతనంలో తల్లి చనిపోయింది; సవతి తల్లి 'కుంటోడా' అని పిలిచేదే గాని, పేరు పెట్టి కూడా పిలిచేది కాదు. దానితో 'కుంటోడు' అన్నది అతడి పేరయింది. సవతి తల్లికి పిల్లలు లేరు – గైనిక్ ప్రోబ్లమ్‌తో యుటెరస్ రిమూవ్ చేశారు. ఆ విధంగా తండ్రి ఆస్తికి ఏకైక వారసుడయిన అతడు కాలేజీ రోజులలో, తన క్లాస్‌మేట్‌ని ప్రేమించాడు. అయితే ఆమెకు యాదవ్ పట్ల జాలి మాత్రమే వుందని; ఆమె యాదవ్ స్నేహితుణ్ణి ప్రేమిస్తుందని తెలుసుకొని కుతకుతలాడిపోయాడు. ఆ తర్వాత మరొకామెను ప్రేమించాడు... ఈ ప్రేమకథా ఇలాగే ముగిసింది. ఇహ తర్వాత తర్వాత... చాలా సంబంధాలు చూశాడు. వారంతా తనను గాక తన ఆస్తిని చూస్తున్నారని గ్రహించిన అతడు ఆ తర్వాత పెళ్ళిచూపులకి వెళ్ళలేదు... ఎలిజిబుల్ బ్యాచిలర్ గానే మిగిలిపోయాడు! అందమయిన అమ్మాయి అతనితో మాట్లాడితే చాలు, ఆమెను ప్రేమిస్తాడు. తాను ఇష్టపడిన అమ్మాయికి ప్రేమలేఖలు రాయడం; రాసిన ప్రేమలేఖల్ని పోస్టు చేసే ధైర్యం లేక కట్టకట్టి అటకమీద దాచుకున్న వారెందరో వున్నారు... కానీ, తన ప్రియురాలు రాసినట్టుగా తానే ప్రేమ లేఖలు రాసుకొని పోస్టు చేసుకున్న ఏకైక వ్యక్తి యాదవ్!

– శిల్పని, శ్యామ్‌ని ఆ స్థితిలో చూసిన యాదవ్ కుతకుతలాడిపోయాడు.

ఎవరో తన గుండె కోస్తున్నట్టు విలవిలలాడిపోయాడు.

అన్నట్టుగానే డిన్నర్ పూర్తికాగానే శిల్పను తన అపార్ట్‌మెంట్‌కి తీసికెళ్ళిన శ్యామ్, దాదాపుగా రాత్రి పదిన్నర గంటల సమయంలో ఆమె వుంటున్న వీధి మొదట్లో డ్రాప్ చేశాడు.

స్నేహితురాలితో కలిసి సినిమాకి వెళ్ళానని చెప్పిన శిల్పకుగాని; ఆమెను వీధి మలుపు దగ్గర డ్రాప్ చేసిన శ్యామ్‌కి గాని తెలియదు – యాదవ్ రూపంలో మృత్యువు ఎదురుచూస్తోందని!

శిల్పను ఆమె ఇంటి దగ్గర దిగబెట్టే ప్రయత్నంలో తలుపులు తాళం వేయకుండా దగ్గరకు వేసి వచ్చాడు శ్యామ్. అదే అతడు చేసిన పెద్దపొరపాటు. ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకున్నాడు యాదవ్.

కారు పార్కుచేసి వచ్చిన శ్యామ్ మెయిన్ డోరు బోల్టు పెట్టి – తానొక్కడే వున్నాననుకొని – ఒంటిమీదున్న దుస్తులన్నీ ఒక్కొక్కటిగా తొలగించసాగాడు. పూర్తి నగ్నంగా తయారయి స్నానించడానికి వెళ్ళాడు. షవర్ ఆన్ చేశాడు. శిల్ప తాలూకు అనుభూతుల్ని నెమరువేసుకుంటూ నీటిదార క్రింద నిలబడ్డాడు.

ఆ శబ్దంలో అడుగుల సవ్వడి వినిపించలేదు.

ఆ కత్తిపోటు తిన్నగా గుండెల్లో దిగింది – ఒకే ఒక కత్తిపోటుకి చెట్టంత మనిషి కుప్పలా కూలిపోయాడు.

తన ప్రేమ కావ్యంలోని ప్రతినాయకుణ్ణి శాశ్వతంగా తొలగించుకున్నానన్న తృప్తితో వెనుదిరిగాడు యాదవ్!

ఆ రాత్రి అతడు తృప్తిగా నిద్రపోయాడు.

***

మార్నింగ్ వాక్‌కి వెళ్ళి అయిదు గంటలకల్లా తిరిగి వచ్చే శిల్పకు 'గుడ్‌మార్నింగ్...' చెప్పడం యాదవ్ దినచర్యలో ఒక భాగం.

ఇంకా చెప్పాలంటే – శిల్పకు గుడ్మార్నింగ్ చెప్పడంతోనే అతడి దైనందిక కార్యక్రమం ప్రారంభమవుతుంది.

బిగుతు డ్రెస్‌లో నీళ్ళలో తడిసిన ముత్యంలా మెరిసిపోయే ఆమెను చూస్తుంటే ఆదో రకమైన ఉద్వేగం అతడిలో ఉరకలేస్తుంది.

ఆ నవ్వు ఓ టానిక్‌లా పని చేస్తుంది – ఆ రోజు మిగతా పనిచేయడానికి 'కిక్' ఇస్తుంది.

ఇంటి ముందుపోలీసు జీపు ఆగడంతో శిల్ప కోసం ఎదురుచూస్తున్న అతడి భృకుటి ముడిపడింది.

శ్యామ్ హత్య కేసులో ప్రధాన నిందితుడుగా పోలీసులు యాదవ్‌ని కస్టడీలోకి తీసుకున్నారు.

ఆ మర్డర్ మిస్టరీ విప్పిన ఏకైక క్లూ:

శ్యామ్‌ని హత్య చేయడానికివెళ్ళిన యాదవ్ కత్తి తీస్తున్నప్పుడు జేబులో నుంచి ఓ పోస్టు చేయని ఉత్తరం జారిపడింది.

ఆ తర్వాత అసలు కథ యాదవ్ నోటి నుంచే వెలువడింది.

"నా శరీరానికి అవిటితనం వుండొచ్చు; వయసు మీద పడి వుండొచ్చు. కానీ నా ప్రేమకు అవిటితనం లేదు – వార్ధక్యం లేదు. నేను శిల్పను మనసారా ప్రేమించాను. ఆమె కోసం నేను ఏదైనా చేయగలను... ఆమె కోరితే నా ప్రాణాల్నయినా..." ఇదీ యాదవ్ కన్ఫెషన్!

***

కృష్ణశాస్త్రిగారి గొంతు మూగబోయినా ఆయన కలం ఆగలేదు. ఆయన పాట తెలుగునాట ప్రతి నోటా వినిపిస్తూనే వుంటోంది.

కృష్ణశాస్త్రిగారి పాట విన్నప్పుడల్లా నాకు శిల్ప–శ్యామ్ గుర్తొస్తారు!

● ఎవడైతేనాకేంటి!

జాతీయ ఉత్తమనటి శోభనను ఇటీవల ఫిలింఫేర్ పత్రికా విలేకరి ఇంటర్వ్యూ చేస్తూ మీకూ హిందీ జాకీష్రాఫ్‌కి మధ్య ఏదో, ఏదేదో వుందంటూ వార్తలు వస్తున్నాయి. దీనిపై మీ సమాధానం ఏమిటని ప్రశ్నించగా, "తమిళం, మళయాళం, తెలుగు, కన్నడ, హిందీలలో ఇప్పటి వరకు ఎన్నో చిత్రాలలో నటించాను. ఏ హీరోతోనూ నాకు సంబంధాలు లేవు. వున్నట్టు ఎవరూ ఎప్పుడూ అనలేదు. ఇప్పుడు మీ నోటి నుంచే మొదటిసారిగా ఇలాంటి ప్రశ్నను విన్నాను. ఇకపోతే త్వరలోనే నేను పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకున్నాను. నా కాబోయే భర్త హిందువైనా, ముస్లిమైనా, క్రిస్టియనైనా నాకు అభ్యంతరాలు లేవు. నా మనసుకు నచ్చిన వాడైతే చాలు!" అంది.

– బాషా

● నాకు అవమానం

మొదటి విద్యార్థి రెండవ విద్యార్థితో "నువ్వు వెధవ్విరా" అన్నాడు.

రెండవ విద్యార్థి మొదటి విద్యార్థితో "నువ్వు చవటవురా" అన్నాడు.

క్లాసులో ఉన్న ఉపాధ్యాయుడు : "నేనొకణ్ణి ఇక్కడ ఉన్నానన్న సంగతి మీరు మర్చిపోతున్నారా" అన్నాడు.

– పాటిబండ్ల

● తప్పదు!

"మనం ఇలా ఎన్నాళ్ళు ప్రేమించుకోవాలి గోపీ?"

"నీ పెళ్ళో, నా పెళ్ళో అయ్యేంతవరకు."

– శ్రీనివాస్కె